మహిళల పక్షపాతి సీఎం కేసీఆర్

రాయికల్ : సింగర్రావుపేటలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్
- జగిత్యాల అర్బన్, బీఆర్‌పూర్, సారంగాపూర్, రాయికల్ పట్టణం, మండలంలో బతుకమ్మ చీరల పంపిణీ
- పలు అభివృద్ధి పనులు ప్రారంభం

జగిత్యాల రూరల్/జగిత్యాల టౌన్/ రాయికల్, అక్టోబర్ 5: మహిళల పక్షపాతి సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఆడపడుచులకు అందించే బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల అర్బన్ మండలం మోతె గ్రామంలో బతుకమ్మ చీరలను, కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను ఎమ్మెల్యే అందజేశారు. బీర్‌పూర్ మండలం నర్సింహులపల్లి గ్రామంలోని యాదవ సంఘ భవనంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అలాగే యువతకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను అందించారు. అనంతరం సారంగాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బతుకమ్మ చీరలు పంపిణీ చేసి క్రీడాకారులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. అనంతరం బతుకమ్మ కుంట వద్ద రూ. 3.5 లక్షలతో బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని సింగర్రావుపేట, భూపతిపూర్‌లో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మహిళలకు బతుకమ్మ చీరలు, యువకులకు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. అదేవిధంగా సింగర్రావుపేటలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. భూపతిపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్, ప్రైమరీ స్కూల్లో అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే ప్రారంభించారు. భూపతిపూర్-వీరాపూర్ గ్రామాల మధ్య రూ. 2.80కోట్లతో నిర్మిస్తున్న రోడ్డుకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. తాట్లవాయి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో రూ. 10లక్షలతో నూతన తరగతి గదులు, రామాలయం వద్ద కల్యాణ మండపం, యాదవ సంఘ భవనాలను ప్రారంభించిన అనంతరం, రూ.5లక్షలతో నిర్మిస్తున్న ఎస్సీ కమ్యునిటీ హాల్, రూ. 3 లక్షలతో నిర్మిస్తున్న గౌడ సంఘం కమ్యునిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయాచోట్ల మాట్లాడు తూ, విద్య, వైద్యం, క్రీడలు, విద్యుత్, వ్యవసాయ రంగాలు మరింత అభివృద్ధి చెందాయన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మహేశ్, సర్పంచ్ స్వప్న-రాజేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ రాజశేఖర్‌రెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేశ్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ జుంబర్తి శంకర్, సర్పంచులు గంగాధర్, లక్ష్మణ్‌రావు, ప్రభాకర్, ఎంపీడీవో శైలజారాణి, ఏపీఎం గంగాధర్, మండల ఉపాధ్యక్షుడు తుమ్మ గంగాధర్, మం డల యూత్ అధ్యక్షుడు శేఖర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ము త్తు, మాజీ సర్పంచ్ రౌతు గంగాధర్, ఉప సర్పంచ్ మహే శ్, బొడ్డు బుచ్చన్న, పిట్ట గంగాధర్, గంగమల్లు, గ్రామ అధ్యక్షుడు చంద్రమౌళి, యూత్ అధ్యక్షుడు రాజ్ తదితరులు పాల్గొన్నారు. రాయికల్‌లో జరిగిన కార్యక్రమాల్లో కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, ఎంపీపీ సంధ్యారాణి, జడ్పీటీసీ జాదవ్ అశ్విని, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ రమాదేవి, వైస్ ఎంపీపీ మహేశ్వర్‌రావు, ఏఎంసీ చైర్‌పర్సన్ రాణి, వైస్ చైర్మన్ మల్లేశ్‌యాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచులు రాంచంద్రారావు, చంద్రశేఖర్, సాగరిక, ఎంపీటీసీ జాన సాగరిక, మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీల్లో జ్యోతి విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల డైరెక్టర్ హరిచరణ్‌రావు

జగిత్యాల టౌన్, అక్టోబర్ 5: జిల్లా కేంద్రంలోని రాంబజార్‌లో గల జ్యోతి హైస్కూల్ విద్యార్థులు సికింద్రాబాద్ బొల్లారంలో సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు జరిగిన ఆరో రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో జ్యోతి విద్యార్థులు ప్రతిభ చూపినట్లు పాఠశాల డైరెక్టర్ బీ హరిచరణ్‌రావు తెలిపారు. బాలికల విభాగంలో శరణ్య, సంజన, మధుప్రియ, రాగిణి, బాలుర విభాగంలో రోహిత్, విశ్వ రోహన్, తౌహిద్ అత్యుత్తమ ప్రతిభ చూపినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్‌రావు, మౌనికారావు, అజిత, పీఈటీలు గౌతమ్, సుభాష్, నిఖిల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సోషల్ ఆడిట్ బృందం

మాట్లాడుతున్న డీఆర్‌డీవో నరేశ్

జగిత్యాల రూరల్, అక్టోబర్ 5: జగిత్యాల రూరల్ మండలంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా రెండో విడుత సోషల్ ఆడిట్ తనిఖీ, ప్రజా వేదిక నిర్వహించినట్లు డీఆర్డీవో పీడీ నరేశ్ పేర్కొన్నారు. జూన్ 1 నుంచి మార్చి 31 వరకు రూ.8.29 కోట్ల వేతనం, మెటీరియల్ కింద ఖర్చు చేసినట్లు తెలిపారు. పది రోజుల నుంచి సోషల్ ఆడిట్ బృందం 29 గ్రామాలను సందర్శించి ఎంపీపీ ఆధ్వర్యంలో ప్రజా వేదిక నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్రప్రసాద్, అసిస్టెంట్ పీడీ శివాజీ, ఎంపీడీవో రాజేశ్వరి, క్యూసీ రాజేంద్రప్రసాద్, ఎస్ఆర్పీ రాఘవులు, ఏపీవో గంగా లక్ష్మణ్, ఈసీ మనోజ్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ సిబ్బంది, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నేడు గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ

కొడిమ్యాల, అక్టోబర్ 5: కొడిమ్యాల, మల్యాల మండలాల్లో గృహలక్ష్మి లబ్ధిదారులకు శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ చేతుల మీదుగా మంజూరుపత్రాలను పంపిణీ చేయనున్నట్లు బీఆర్ఎస్ కొడిమ్యాల మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, మల్యాల ఎంపీపీ మిట్టపెల్లి విమల-సుదర్శన్ తెలిపారు. కొడిమ్యాల మండలంలోని లబ్ధిదారులకు సూరంపేట రోడ్డులోగల మున్నూరు కాపు సంఘంలో, మల్యాల మండలంలో రైతు వేదికలో పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.

మోరపల్లిలో బతుకమ్మ చీరలు..

బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు

జగిత్యాల రూరల్, అక్టోబర్ 5: మోరపల్లి గ్రామంలో జగిత్యాల సహకార సంఘం అధ్యక్షుడు పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి గురువారం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బొల్లె సతమ్మ-గంగారాం, ఉప సర్పంచ్ రామ్మోహన్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రాజిరెడ్డి, వార్డు మెంబర్ తిరుపతి, లింగన్న, నాయకులు దేవయ్య, రాజిరెడ్డి, లక్ష్మణ్, గంగారావు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణకు హాజరైన కొడిమ్యాల సర్పంచ్

కొడిమ్యాల, అక్టోబర్ 5: కొడిమ్యాల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఏలేటి మమత-నర్సింహారెడ్డి హైదరాబాద్‌లో జరుగుతున్న మహిళా సర్పంచులకు శిక్షణ వెళ్లారు. జాతీయ మహిళా కమిషన్ భారత ప్రభుత్వం న్యూఢిల్లీ వారి సహకారంతో రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి సంస్థ మహిళా సర్పంచులకు 'పంచాయతీ రాజ్ సంస్థలో మహిళలు' అనే అంశంపై జరుగుతున్న మూడు రోజుల శిక్షణకు తరలివెళ్లారు. హైదరాబాద్‌లోని టీఎస్ఐఆర్‌డీ రాజేంద్రనగర్‌లో శిక్షణ నిర్వహిస్తున్నారు.

శిక్షణలో పాల్గొన్న వివిధ గ్రామాల సర్పంచులు

పీఆర్సీని స్వాగతిస్తున్నాం

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు గంగరాజం

జగిత్యాల టౌన్, అక్టోబర్ 5: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పీఆర్సీని తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా పక్షాన స్వాగతిస్తున్నామని అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎల్లా గంగరాజం అన్నారు. గురువారం జిల్లా పెన్షనర్ భవనంలో జిల్లాలోని 8 శాఖల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహించి పలు తీర్మాణాలు చేశారు. ఈ సందర్భంగా గంగరాజం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పీఆర్సీని స్వాగతిస్తున్నామని అన్నారు. సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కరబూజ రవీందర్, కోశాధికారి మల్లికార్జున్‌తో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వేతన సవరణ సంఘ ఏర్పాటు హర్షణీయం

జగిత్యాల కలెక్టరేట్, అక్టోబర్ 5: రాష్ట్ర ప్రభుత్వం వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్‌కుమార్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు వీ ప్రకాశ్‌రావు, నారాయణ, యాకుబ్, హుస్సేన్ పాల్గొన్నారు.

సీఎమ్మార్ చెల్లించిన మిల్లులకే

ధాన్యం అలాట్‌మెంట్

- అదనపు కలెక్టర్ బీఎస్ లత

జగిత్యాల కలెక్టరేట్, అక్టోబర్ 5: గడిచిన వానాకాలానికి సంబంధించిన ధాన్యానికి సంబంధించి 50శాతం కస్టం మిల్లింగ్ రైస్ అందించిన రైస్ మిల్లర్లకే 2023-24 వానకాలం సీజన్‌కు సంబంధించిన ధాన్యాన్ని అలాట్‌మెంట్ ఇస్తామని రెవెన్యూ అదనపు కలెక్టర్ బీఎస్ లత అన్నారు. 2021-22 వానాకాలం, యాసంగి, 2022-23 వానాకాలానికి సంబంధించిన కస్టం మిల్లింగ్ రైస్ చెల్లింపులు, 2023-24 వానాకాలం ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ కార్యాచరణపై జిల్లాలోని బాయిల్డ్, రా రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 2021-22 వానాకాలం, యాసంగికి

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

సంబంధించి కస్టం మిల్లింగ్ రైస్ చెల్లింపులను పూర్తి చేయాలన్నారు. 2022-23 కు సంబంధించిన సీఎంఆర్‌ను చెల్లించే చివరి తేదీని నవంబర్ 30 వరకు పొడిగించిందని, ఈలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల జిల్లా అధికారి, జిల్లా మేనేజర్ పాల్గొన్నారు.

కొడిమ్యాల పోలీస్ స్టేషన్ తనిఖీ

ఠాణా ఆవరణలో మొక్కనాటి నీరు పోస్తున్న డీఎస్పీ

కొడిమ్యాల, అక్టోబర్ 5: కొడిమ్యాల పోలీస్ స్టేషన్ జగిత్యాల డీఎస్పీ వెంకటస్వామి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డులను పరిశీలించారు. నేరస్తులు, కేసుల పూర్వాపరాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మల్యాల సీఐ బిల్లా కోటేశ్వర్, కొడిమ్యాల, మల్యాల, పెగడపల్లి ఎస్ఐలు వెంకట్రావ్, కుమారస్వామి, సతీశ్ ఉన్నారు.

కార్యవర్గం

పెగడపల్లి, అక్టోబర్ 5: బతికపల్లి గ్రామంలో గురువారం నూతనంగా మున్నూరు కాపు సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా క్యాస మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడిగా మండ రాజిరెడ్డి, కోశాధికారిగా రాజుల చంద్రయ్య, కార్యవర్గ సభ్యుడిగా మండ అర్జయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన సంఘ నాయకులకు నూతన అధ్యక్షుడు మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా అనుమల్ల భూలక్ష్మి @ పాట్టవర్తిని సంధ్యారాణి, భర్త, పి. రాజేశం, R/o. మోతె, జగిత్యాల మం॥ & జిల్లా గారు జగిత్యాల మం॥ & జిల్లాలోని మోతె విలేజ్‌నందు సర్వే నెం. 625 లో 415.55 చ.గ.లలో గల RCC ఇల్లును (నెం. 4-59/4) రెనోవేషన్ చేయుటకు లోను నిమిత్తము "LIC HOUSING FINANCE LTD" కరీంనగర్ బ్రాంచ్ గారిని సంప్రదించినారు. లోగడ అనుమల్ల భూలక్ష్మి @ పాట్టవర్తిని సంధ్యారాణి గారు ఇట్టి ఇంటి ప్లాటును 1) అడ్డగూరి సుశీల 2) ఊటూరి రుక్మమ్మ 3) ఊటూరి రాజన్న, ముగ్గురి నివాసం వంజరివాడ, జగిత్యాల గార్ల నుండి రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెం. 3933/1996 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిస్టర్డ్ రిలీజ్ డీడ్ నెం. 6310/2015 పోయినదని అనుమల్ల భూలక్ష్మి @ పాట్టవర్తిని సంధ్యారాణి గారు తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంటుపై గాని లేదా పై ప్రాపర్టీ పై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాతపూర్వక ఆధారాలతో (15) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో "LIC హౌజింగ్ ఫైనాన్స్ లి" కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రొసీడు కాగలరు.

ఇట్లు: సం/- **సాన చంద్రమోహన్,** అడ్వకేట్ TS/138/1995
ఫ్లాట్ నెం. 303, శ్రీ సాయి ఎవెన్యూ, ముకరంపుర, కరీంనగర్. సెల్: 9666077777 / 91414 99999